యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న యోగేశ్వర్

చంపాపేట: నిత్యం యోగా సాధనతో సంపూర్ణ మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందని యోగారత్న అవార్డు గ్రహీత యోగేశ్వర్ అన్నారు. గురువారం చంపాపేటలోని లోటస్‌ల్యాబ్ ఉన్నత పాఠశాలలో యోగా గురువు ఇస్మాయిల్ గురూజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం నుంచి పాఠశాలలో ప్రారంభం కానున్న యోగా శిక్షణ తరగతుల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యోగేశ్వర్ మాట్లాడుతూ...ఆదివారం నుంచి ప్రతీరోజు సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమయ్యే యోగా శిక్షణ తరగతులలో పలు రకాల వ్యాయామాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, ధ్యానం వంటి అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు శ్రీనివాస బంగారయ్యశర్మ, రమేష్ గుప్త, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

‘అధికారుల నిర్లక్ష్యానికి ముగ్గురు బలి’

మన్సూరాబాద్: బిల్డర్, జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతోనే ముగ్గురు బలయ్యాయని, మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. చంద్రపురికాలనీలోని సెల్లార్ తవ్వక ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు చెందిన దినసరి కూలీలు మృత్యువాత పడటం బాధాకరమని, బిల్డర్, నిర్మాణదారుడు, సెల్లార్ తవ్వక కంట్రాక్టర్, లేబర్ కాంట్రాక్టర్ ఇంతవరకు ఘటన స్థలానికి రాలేదని, మృతుల కుటుంబాలకు పరిహారంపై స్పందించడం లేదని మండిపడ్డారు. ఎలాంటి సెట్‌బ్యాక్ లేకుండా తవ్వకాలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ వెంట వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, బాపిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాయకులు హరీష్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, పారంద సాయి పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..

చైతన్యపురి: మట్టిదిమ్మెలు కూలి ముగ్గురు మృతి చెందిన ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎల్‌బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి గురువారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్‌ను కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ ప్రజల ఇంటి నిర్మాణాలకు అనుమతులు లేకపోతే అధికారులు వారిని వేధిస్తుంటారని, జాతీయ రహదారి పక్కనే అక్రమంగా భారీ సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోక పోవటం ఏంటన్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ముగ్గురు మృత్యువాత పడ్డారని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాతరాజు నరసింహ, రమావత్ సక్రునాయక్, శ్రీను, బోయపల్లి రములుగౌడ్ మద్దిలేటి పాల్గొన్నారు.


సెల్లార్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

అన్ని కాలనీల్లో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు


పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న పవన్‌కుమార్

నాగోలు: డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధి కృషి చేస్తానని కొత్తపేట కార్పొరేటర్ నాయిని పవన్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని మానస ఎన్‌క్లేవ్‌లో పర్యటించి పార్కు స్థలాన్ని పరిశీలించి ఈ స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. రూ. 47 లక్షల వ్యయంతో స్నేహపురికాలనీ, మోహన్‌నగర్, జనప్రియ, సత్యానగర్‌లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుందర్ నారాయణ, వెంకట రామయ్య, నవీన్, వెంకటేష్, అంజనీ, భాగ్యరేఖ పాల్గొన్నారు.

వసతుల కల్పనకు కృషిచేస్తా

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. గురువారం ఆమె హనుమాన్‌నగర్‌కాలనీలో ప్రజలకు వీధి దీపాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..డివిజన్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్ని ప్రాంతాల్లో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, కృష్ణాగౌడ్, శ్రీను, మమత మల్లేష్‌గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


వీధి దీపాలను అందజేస్తున్న సుజాతానాయక్

జాతీయ సైలెంట్ ఒలింపియాడ్‌లో సత్తా


సత్తా చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చాదర్‌ఘాట్: ముంబైలో జరిగిన జాతీయస్థాయి సైలెంట్ ఒలింపియాడ్ స్పోర్ట్స్‌మీట్‌లో మలక్‌పేట ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను వికలాంగుల సహకార సంస్థ డైరెక్టర్ బి.శైలజ, వ్యాయామ ఉపాధ్యాయురాలు శేషారత్నం, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్పోర్ట్స్‌మీట్‌లో రన్నింగ్, లాంగ్ జంప్, చెస్, షాట్‌పుట్ తదితర పోటీల్లో బధిర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 6 బంగారు, 12 రజత, 5 కాంస్య పతకాలు సాధించారన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడంతో పాటు క్రీడల్లోనూ శిక్షణ ఇస్తున్నామన్నారు.

పైపులైన్ మార్గంలో తవ్వకాలు వద్దు


లీకేజీపై మాక్ డ్రిల్ చేస్తున్న అగ్నిమాపక, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు

- కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి
- హెచ్‌పీసీఎల్ గ్యాస్ పైపు లైన్ లీకేజీపై మాక్‌డ్రిల్

మహేశ్వరం: హసన్– చర్లపల్లి హెచ్‌పీ గ్యాస్ పైపులైన్ మార్గంలో రైతులు, ప్రజలు ఎలాంటి తవ్వకాలు జరపొద్దని కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి నాగిరెడ్డిపల్లి గ్రామంలో గ్యాస్ పైపులైప్ లీకేజీపై అవగాహన కల్పించి, మాక్ డ్రిల్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రం హసన్ నుంచి తెలంగాణలోని చర్లపల్లి వరకు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారీ గ్యాస్ పైప్‌లైన్‌ను భూమి లోపలి నుంచి తీసిందని తెలిపారు. పైపులైన్ ఉన్న చోట మట్టితవ్వకాలు, తొలగింపు పనులు చేపట్టరాదని, బోర్లు, భవనాల నిర్మాణం చేయొద్దని సూచించారు. అలాంటి పనులు చేయాలనుకున్న వారు లైన్ వాకర్‌కు సమాచారం ఇస్తే, కంట్రోల్ రూమ్‌కు తెలిపిన అనంతరం సిబ్బంది, అధికారులు పరిశీలించి అనుమతి ఇస్తారని వివరించారు. పైపులైన్‌కు ఎలాంటి నష్టం కలిగించినా పెట్రోలియం, మినరల్ పైపు లైన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. పైపులైన్ మార్గంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా రైతులు, ప్రజలు పెట్రోలియం అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ డిప్యూటీ కలెక్టర్ రాములు, మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రతిమ, జిల్లా ఇండస్ట్రీ ఏడీ శ్రీకాంత్‌రెడ్డి, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి పుల్లయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీతా, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు, అగ్నిమాపక అధికారి నాగార్జున, హెచ్‌పీసీఎల్ ఎల్‌పీజీ ప్లాంట్ డీజీఎం ఉదయ్ కృష్ణ, కిరణ్, హసన్– చర్లపల్లి డీజీఎం అనుజ్ ఎస్.బరోనీయా, మేనేజర్ శశిధర్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.


హస్తినాపురం పద్మావతి కాలనీలో చెత్త వద్ద పశువుల సంచారం


విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీలో పందుల స్వైర విహారం

పడకేసిన పారిశుద్ధ్యం.. పరిసరాలు దుర్గంధం

- కాలనీల్లో పేరుకుపోతున్న చెత్త కుప్పలు
- పందుల, స్వైర విహారం

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో పారిశుద్ధ్యం పడకేసింది. వివిధ ప్రాంతాల్లో రోడ్ల వెంబడి, ఖాళీ స్థలాల్లో భారీగా చెత్తకుప్పలు పేరుకుపోతుండటంతో పరిసరాలు అపరిశుభ్రం మారడంతో ఆయా ప్రాంతాల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. శానిటేషన్ అధికారుల పర్యవేక్షణ లోపం, సరిపడా సిబ్బంది లేకనే పారిశుద్ధ్య పనులు సరిగా జరగడం లేదని కాలనీల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అనధికారికంగా డస్ట్ బిన్లు..

వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం, హయత్‌నగర్ తదితర డివిజన్లలో రోడ్ల వెంబడి, ఖాళీ స్థలాల్లో భారీగా చెత్త పేరుకుపోతోంది. జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లే కాకుండా పలు ప్రాంతాల్లో అనధికారికంగా డస్ట్ బిన్లు దర్శనం ఇస్తున్నాయి. కాలనీల ప్రజలు ఇళ్ల వద్దకు వచ్చిన చెత్త రిక్షాలు, ఆటోలకు చెత్త వేయకుండా ఖాళీ స్థలాలు, రోడ్లపై కవర్లలో తెచ్చి పారవేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో చెత్తను వేయకుండా నియంత్రించడం, పేరుకుపోయిన చెత్తను సకాలంలో తొలగించడంలోనూ శానిటేషన్ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

స్పందించని అధికారులు

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్ ఫేజ్–3, సామనగర్ పరిసర ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రివేళ కుక్కలు విపరీతంగా మొరుగుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సరిగా జరగకపోవడంతో పేరుకుపోతున్న చెత్త కుప్పల్లో పందులు, పశువులు స్వైర విహారం చేస్తుండంతో చెత్తంతా రోడ్లపై వస్తుందని స్థానికులు వాపోతున్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీ, పరిసర ప్రాంతాలలో కుక్కలు, పందుల సంచారం అధికంగా ఉంది. ఆయా సమస్యలు పరిష్కరించాని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని ఉన్నతాధికారులు స్పందించి పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

వనస్థలిపురం: వనస్థలిపురం ఎన్జీవోస్‌కాలనీలో గ్రంథాలయ భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కాలనీపెద్దలు గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌కు వినతి పత్రం ఇచ్చారు. ప్రస్తుతం రేకుల షెడ్డులో ఉన్న గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుందని, భవన నిర్మాణం కోసం కాలనీ సొసైటీ 400 గజాల స్థలం కేటాయించిందని, భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు కూడా మంజూరు అయ్యాయని మధుయాష్కీగౌడ్ దృష్టికి తెచ్చారు. వినతి ఇచ్చిన వారిలో శ్రీనివాస్‌రెడ్డి, సోమయాజులు, జైపాల్‌రెడ్డి, కావేరి, వర్ధని, సంజయ్, వీరప్ప ఉన్నారు.

చెక్కు పంపిణీ..

మన్సూరాబాద్: ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలు సీఎం రిలీఫ్‌ఫండ్‌తో ఉపశమనం పొందుతున్నారని మధుయాష్కీగౌడ్ అన్నారు. హయత్‌నగర్‌కు చెందిన కందుకుని సైదులుకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నగోని రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ రాధ ధీరజ్‌రెడ్డి తెలిపారు. గురువారం కార్పొరేటర్ పలు కాలనీలో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడారు. కాలనీలోని డ్రైనేజీ, పారిశుద్ధ్య, రోడ్డు సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దశలవారీగా కాలనీలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు.

చైన్ స్నాచర్ రిమాండ్

నాగోలు: జల్సాలకు అలవాటు చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన విద్యార్థిని ఎల్‌బీనగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లాకు చెందిన ఉప్పులేటి శశికుమార్ (21) మన్సూరాబాద్, సూర్యోదయనగర్ కాలనీలో ఉంటూ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. చెడు వ్యసనాలు, జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశాడు.వాటిని తీర్చేందుకు దొంగతలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒంటరిగా ఉండే మహిళలను టార్గెట్ చేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడాలని చంద్రపురికాలనీలో పలుమార్లు రెక్కీ నిర్వహించాడు. ఈ నెల 3న చంద్రపురి కాలనీలోని తన నివాసంలో ఉన్న బుర్రి రుక్మిణి వృద్ధురాలు వాకింగ్ చేస్తుండగా ఆమె మెడలోని 15 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలో ఆధారంగా శశికుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు ఒప్పుకోవడంతో రిమాండ్‌కు తరలించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ భవ్య హాస్పిటల్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11కేవీ ఆనంద్‌నగర్, ఆలిండియా రేడియో స్టేషన్, హయత్‌నగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు. 11కేవీ హైకోర్టుకాలనీ, ఆలిండియా రేడియో ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు. 11కేవీ కొత్తపేట, మారుతీనగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలి


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

మలక్‌పేట: ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సర్కార్ తీర్మానం చేయడం పట్ల ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నేతలు దేవులపల్లి గోపాల్‌మాదిగ, కొయ్యాడ వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో గురువారం గడ్డిఅన్నారంలోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేత జి. శ్యామ్‌రావు మాట్లాడుతూ.. లోపాలను సవరించి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాబు శ్రీనివాస్, ధర్మేందర్, నర్సింహ్మా, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, మహేందర్, డి, రాజు, డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘ఉన్నత వర్గాలదే పెత్తనం’

నాగోలు : జనాభాలో బీసీలు 50 శాతానికి పైగా ఉన్నా పెత్తనం మాత్రం ఉన్నత వర్గాల చేతుల్లోనే ఉందని అవేర్ పౌండేషన్ చైర్మన్ కటకం నర్సింగ్‌రావు ఆరోపించారు. ఈ నెల 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా గురువారం మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో పద్మశాలీ కులస్తులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ కులాలకు చెందిన ప్రజల్లో చైతన్యం వచ్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిజాం కళాశాల ప్రొఫెసర్ తడక యాదగిరి మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ, ఏలే నరేంద్ర స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, పురేందర్‌నేత, నరసింహ రావు, శ్రీకాంత్, ఆనందం, శ్రీధర్, కృష్ణ, శ్రీహరి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగ్ రావు

8న మత్స్య మహిళా జాతీయ సదస్సు


మత్స్య మహిళా జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న గోరెంకల నర్సింహ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 8వ తేదీన మత్స్య మహిళా జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ, ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ అన్నారు. గురువారం సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మత్స్య మహిళలకు ఒకే విధమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చైర్మన్ మెట్టు సాయికుమార్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, హైదరాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కొప్పు పద్మ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ముఠా విజయ్‌కుమార్, మహిళా రాష్ట్ర నాయకులు బక్కి బాలమణి, చంద్రి పుష్ప, కుంట పుష్పలత, కర్రెల్లి నవనీత, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం.. సామాన్యుడి వజ్రాయుధం

కాచిగూడ: సమాచార హక్కు చట్టం సమాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు. గురువారం బర్కత్‌పురలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గోపినాథ్‌ను ఎన్నుకుని నియామకపు పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005ను ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పక్బందీగా అమలు చేయాలన్నారు. ఆర్‌టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కోరిర సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని సూచించారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. ప్రజలతో పాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయొద్దని కోరారు. అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.

వృద్ధుడి అదృశ్యం

హయత్‌నగర్: బతుకు దెరువుకోసం నగరానికి వచ్చిన ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం .. వనపర్తికి చెందిన దేవాని బక్కన్న(72) కోటమ్మ బతుకుదెరువు కోసం వచ్చి గత నెల 21న కంట్లూర్ సమీపంలోని పాపయ్యగూడలో సుగుణమ్మ వద్ద గేదెలను కాసేందుకు చేరారు. అక్కడే గుడిసెలో నివసిస్తున్నారు. డిసెంబర్ 24న బక్కన్న కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.


మలక్‌పేట షో రూమ్‌లో కియో సైరోస్ వాహనాన్ని ఎస్‌బీఐ సీజీఎమ్ రాజేష్ కుమార్, తదితరులతో కలిసి ఆవిష్కరించారు.
–సాక్షి, సిటీబ్యూరో

15 నుంచి క్యారమ్ టోర్నమెంట్

ఎల్‌బీనగర్: రంగారెడ్డి జిల్లా క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 52వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్యారమ్ టోర్నమెంట్‌ను ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు మన్సూరాబాద్ డివిజన్ మల్లికార్జున్‌నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, వెటరన్ సింగిల్స్, పురుషుల డబుల్స్ విభాగాలు ఉంటాయని బయటి జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం ఉంటుందని పూర్తి వివరాలకు 9848546234, 9440307023 నంబర్లను సంప్రదించాలన్నారు.

10 నుంచి రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

చాదర్‌ఘాట్: కుటుంబ సమగ్ర సర్వే, ప్రజాపాలనలో రేషన్‌కార్డుల దరఖాస్తులు తిరస్కరణకు గురైన, ఇప్పటి వరకు చేసుకోని వారు 10వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని మలక్‌పేట సర్కిల్–6 డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఉంటారని అక్కడ కొత్త రేషన్ కార్డుల కోసం తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.11, వంకాయ రూ.23, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.10, క్యారెట్ రూ.18, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.34, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.19, సొరకాయ రూ07, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.35, చామగడ్డ రూ.45, మునగ రూ.70, చిలుకడ దుంప రూ.65, కీర రూ.23, బీన్స్ రూ.40, క్యాప్సికమ్ రూ.35. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



మలక్‌పేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందని బీజేపీ భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సండడి సురేందర్‌రెడ్డి అన్నారు. మూసారంబాగ్ డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్ ఆధ్వర్యంలో గురువారం మూసారంబాగ్ చౌరస్తాలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం అన్ని విధాలుగా ప్రగతి పథంలో ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, సురేందర్, భరత్, రంజిత్, చందు, పరశురామ్, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం


స్వర్ణను సన్మానిస్తున్న రమేష్‌రెడ్డి

మలక్‌పేట: చదువులో ప్రతిభ చాటుతూ ఎమ్మెస్సీలో సీటు సాధించిన గిరిజన విద్యార్థిని నేనావత్ స్వర్ణను సలీంనగర్ షిరిడీ సాయి సంస్థాన్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి బాబా సన్నిధిలో సన్మానించారు. మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ బస్తీకి చెందిన స్వర్ణకు రమేష్‌రెడ్డి మొదటి నుంచి చదువుకు చేయూతను అందిస్తున్నారు. 2022లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుకు ఆర్థికంగా చేయూతనిచ్చి ల్యాప్‌టాప్ అందజేశారు. తమిళనాడులోని గవర్నమెంట్ మోహన్‌కుమార మంగళం మెడికల్ కాలేజీ సెలంలో ఇటీవల ఎమ్మెస్సీ(జనరల్ సర్జన్) సీటు రావడంతో గురువారం స్వర్ణను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వర్ణ ఎమ్మెస్సీ పూర్తయ్యే వరకు తన సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సండడి సురేందర్‌రెడ్డి, కొప్పుల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, R.R.DISTRICT AT: L.B.NAGAR
G.W.O.P. No. 3 OF 2025

Between:
Bommidi Satyam ...Petitioner
And
All concerned ...Respondents
To,
All Concerned

The Petitioner, Sri Bommidi Satyam, S/o. B.Narsaiah, Aged about 42 years, occ: Business, R/o.H.No.5-5-1177,Ganesh nagar, Vanasthalipuram, Ranga Reddy district-500070, had filed the above GWOP praying this Hon'ble court to appoint him as the guardian to his mentally disable wife, Smt. Bommidi Sujatha to sell the petition schedule property which is on her name for her welfare and also towards the welfare of their two children B. Dhanush and B. Havish.

This notice is hereby issued to the Respondents regarding the institution of the above GWOP. If any person has any objection to grant of permission to the petitioner for appointment as the legal guardian of his mentally disable wife Smt. Bommidi Sujatha to sell the petition schedule property, then he/she should appear in the court on 21-02-2025 at 10:30 AM, either in person or through an authorised agent or lawyer for filing objections failing which the petition shall be decided in accordance with law.

SCHEDULE OF PROPERTY

All the said land totally admeasuring 107 Sq. Yds or its equivalent to 89.46Sq.Mtrs., bearing Plot No. 105,East Part, forming part of Sy.No's. 225, 226, 227, 245, 246 & 247 of Venkatadrinagar, situated at Amangal, Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, R.R.District in Ward No.04, Block No. 11 of GHMC, Hayathnagar Circle under Registration Sub-District, Hayathnagar and bounded by:North: 25 FEET WIDE ROAD, South: PLOT No.106, East: 25 FEET WIDE ROAD, West: PLOT No.105 WEST PART.

//By order of the Court//
Sd/- **B.HARI KRISHNA**
Advocate
H.No.2-4-69/1/B,Gandhinagar, Uppal, Hyderabad-500039. Phone-9160803007.